ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సోమవారం 07, సెప్టెంబర్ 2026 | పేజీలు: 4 | వెల: రూ.1



## కాంగ్రెస్ మాట విని తప్పుడు కేసులు పెడితే వదిలే ప్రసక్తే లేదు..

- బీఆర్ఎస్ పాలనలో పోలీసులు పారదర్శకంగా విధులు నిర్వహించారన్న పువ్వాడ
- కాంగ్రెస్ నేతలకు అనుకూలంగా పనిచేస్తున్న అధికారుల జాబితా తమ వద్ద ఉందని వెల్లడి
- బీఆర్ఎస్ శ్రేణులను వేధిస్తే మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిక



## రాష్ట్రవ్యాప్తంగా 369 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు.. టెండర్లు

- ఈవీ ఛార్జింగ్ మౌలిక వసతుల విస్తరణకు టీజీ రెడ్కో చర్యలు
- 369 స్టేషన్ల ఏర్పాటు, నిర్వహణకు ప్రైవేట్ ఆపరేటర్లకు అవకాశంv
- హైదరాబాద్ పరిధిలో 200 ఛార్జింగ్ స్టేషన్ల అభివృద్ధి
- గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి ప్రాంతాలకు విస్తరణ
- 200 స్టేషన్లను ఆరు క్లస్టర్లుగా అభివృద్ధి చేయనున్న రెడ్కో
- వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్‌ల్లో 169 స్టేషన్లు
- పెరుగుతున్న ఈవీ మార్కెట్‌కు అనుగుణంగా మౌలిక వసతుల విస్తరణ
- ఛార్జింగ్ టారిఫ్ యూనిట్‌కు రూ.13గా నిర్ణయం
- సెప్టెంబర్ 7న రెండు ప్రీ-బిడ్ సమావేశాల నిర్వహణ
- సెప్టెంబర్ 8 నుంచి 22 వరకు బిడ్ల సమర్పణకు అవకాశం

హైదరాబాద్, (ప్రజాస్వరం):

రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని మరింత వేగవంతం చేయడంతో పాటు పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ మౌలిక వసతులను భారీగా విస్తరించేందుకు తెలంగాణ పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టీజీ రెడ్కో) కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 369 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, నిర్వహణ, అప్‌గ్రేడేషన్, వాణిజ్య నిర్వహణ కోసం ప్రైవేట్ ఛార్జ్ పాయింట్ ఆపరేటర్ల (సీపీఓలు) నుంచి టెండర్లు ఆహ్వానించింది.

రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో వాటికి అనుగుణంగా పబ్లిక్ ఛార్జింగ్ సదుపాయాలను విస్తరించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. పెరుగుతున్న ఈవీ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ రంగం మిగతా 2లో..

## బహుజన తెలంగాణ సాధనే మా లక్ష్యం

- కొడంగల్ కేంద్రంగా కాంగ్రెస్‌పై పాంచజన్య శంఖారావం
- ఈనెల 23న కోస్గిలో పాంచజన్య సంకల్ప సభ
- సభ పోస్టర్‌ను ఆవిష్కరించిన తెలంగాణ రక్షణ సేన అధినేత కవిత
- రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని విమర్శ
- ఆరు గ్యారంటీల్లో సగం కూడా ఎందుకు అమలు కాలేదని ప్రశ్న
- అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం అందిస్తామని హామీ
- బహుజన తెలంగాణ సాధనే తమ ప్రధాన లక్ష్యమని వెల్లడి
- బీజేపీ కొడంగల్ ఇన్‌చార్జి ప్రభాకర్ కులకర్ణి పార్టీలో చేరిక
- *కులకర్ణితో పాటు అనుచరులకు కండువాలు కప్పిన కవిత
- *బహుజన తెలంగాణ కోసం పనిచేస్తానన్న ప్రభాకర్ కులకర్ణి





## అసెంబ్లీకి అందరూ రావాలి

- బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం
- అసెంబ్లీ, మండలి చర్చల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచన
- శాసనసభ సమావేశాలను ఎవరూ లైట్‌గా తీసుకోవద్దని హెచ్చరిక
- స్పీకర్ వైఖరిపై బీఆర్ఎస్ఎల్పీలో చర్చించాలని సూచన
- అసెంబ్లీ సమావేశాలను 15 నుంచి 20 రోజులు నిర్వహించాలని డిమాండ్
- బీఏసీ సమావేశంలో ఈ అంశంపై పట్టుబట్టాలని గులాబీ నేతలకు ఆదేశం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు కోపంగా ఉన్నారని కేసీఆర్ వ్యాఖ్య
- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తానని బీఆర్ఎస్ అధినేత ప్రకటన
- వచ్చే ఎన్నికల్లో వందశాతం అధికారంలోకి వస్తామని ధీమా
- నదీ జలాల వాటాల కోసం అవసరమైతే యుద్ధమేనని స్పష్టీకరణ

హైదరాబాద్, (ప్రజాస్వరం):

అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ తప్పనిసరిగా హాజరై ప్రతి చర్చలో చురుకుగా పాల్గొనాలని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దిశానిర్దేశం చేశారు. ఎవరూ అసెంబ్లీ సమావేశాలను తేలిగ్గా తీసుకోవద్దని సూచించారు. ఆదివారం ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ, శాసనమండలిలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన చర్చించారు.

ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజా సమస్యలపై అసెంబ్లీ, మండలిలో జరిగే చర్చల్లో బీఆర్ఎస్ సభ్యులు పూర్తి స్థాయిలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. ప్రతిపక్షంగా పార్టీ సభ్యుల మిగతా 2 లో..

## అసెంబ్లీకి వస్తే కేసీఆర్‌కు సమాధానం చెప్తాం

### రోడ్లపై మాట్లాడటం కాదు.. సభకు వచ్చి ప్రశ్నించాలి

- పదేళ్లు సీఎంగా పనిచేసిన అనుభవాన్ని పంచుకోవాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తోంది
- విపక్షాల సోషల్ మీడియా విషప్రచారాన్ని తిప్పికొట్టాలి
- పేదల ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- రెండున్నరేళ్లలో రైతుల ఖాతాల్లో రూ.1.60 లక్షల కోట్లు జమ చేశాం
- ఎన్నికల నాటికి ఆరు గ్యారంటీలను సంపూర్ణంగా చేస్తామని ప్రకటించారు
- రూ.8 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పగించారు
- అప్పులు చెల్లిస్తూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం
- వైఖరి మార్చుకోకపోతే మరో పదేళ్లు రోడ్లపైనే ఉంటారు
- ఐటీపరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు





సిద్దిపేట, (ప్రజాస్వరం):

భారత రాష్ట్ర సమితి నేతలతో రోడ్లపై మాట్లాడించడం కాదని.. వారు అసెంబ్లీకి వస్తే అక్కడే సమాధానం చెబుతామని తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి తన అనుభవాన్ని పంచుకోవాలని సూచించారు. ఇందిరాపార్క్ వద్ద పీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో పాటు కాంగ్రెస్ ముఖ్యనేతలు జగ్గారెడ్డి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తోందన్నారు. విపక్షాలు సోషల్ మీడియాలో చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆర్టీసీ బస్సుల్లో కాంగ్రెస్ మిగతా 2 లో..

## కొత్త ప్రపంచ పటానికి మద్దతు

### సరిహద్దుల మార్పులను అంగీకరించం: భారత్

- ఈక్వల్ ఏరియా మ్యాప్ వినియోగానికి భారత్ మద్దతు
- ఐరాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేసిన భారత్
- పటంలో వైశాల్యాలను కచ్చితంగా చూపించడానికే మద్దతు
- సరిహద్దుల చిత్రణలో మార్పులకు ఆమోదం లేదని స్పష్టీకరణ
- వివాదాస్పద భూభాగాల విషయంలో భారత వైఖరి స్పష్టం
- జమ్మూ కశ్మీర్, లద్దాఖ్‌ను అధికారిక పటం ప్రకారమే చూపాలని వెల్లడి
- తప్పుదారి పట్టించే చిత్రీకరణలను అంగీకరించబోమన్న జయస్వాల్
- సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతపై రాజీ లేదని స్పష్టీకరణ
- కొత్త పటంలో భారత్, ఆఫ్రికాలు పెద్దగా కనిపించే అవకాశం
- 16వ శతాబ్దపు మర్కేటర్ పటానికి కాలం చెల్లినట్లేనని వెల్లడి

హైదరాబాద్, (ప్రజాస్వరం):

వివిధ దేశాలు, ఖండాల వాస్తవ వైశాల్యాన్ని మరింత కచ్చితంగా చూపించే 'ఈక్వల్ ఏరియా మ్యాప్' వినియోగంపై ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానానికి భారత్ మద్దతు తెలిపింది. అయితే ఈ మద్దతును ప్రపంచ పటంలో రాజకీయ ఉద్దేశాలతో నిర్దిష్ట మార్పులు చేయడానికి, అంతర్జాతీయ సరిహద్దులను మార్చి చూపించడానికి ఇచ్చిన ఆమోదంగా భావించరాదని భారత్ స్పష్టం చేసింది.

కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జయస్వాల్ మాట్లాడుతూ.. ఐరాస తీర్మానానికి భారత్ అనుకూలంగా ఓటు వేసిందని తెలిపారు. ఓటు వేసిన కారణాలను కూడా భారత్ మిగతా 2లో..



## ఢిల్లీలో కుప్పకూలిన నాలుగంతస్తుల భవనం

- సౌత్ క్యాంపస్ సమీపంలో ఘటన.. రంగంలోకి రెస్క్యూ టీమ్
- సత్య నికేతన్ నైరుతి ప్రాంతంలో భవనం కూలిన ఘటన
- శిథిలాల కింద చిక్కుకున్న ఇద్దరి వ్యక్తుల రక్షణ
- పీజీగా సేవలందిస్తున్న భవనం కూలిపోయినట్లు అధికారుల వెల్లడి
- భవనంలో సుమారు 50 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం
- సెలవు రోజు కావడంతో పీజీలోనే విద్యార్థులు ఉన్నట్లు వెల్లడి
- 12 ఫైరింజిన్లతో సహాయక చర్యలు చేపట్టిన అధికారులు





## కేసీఆర్ ప్రతిపక్ష నేత హోదాకు న్యాయం చేయాలి

- అసెంబ్లీకి రాకపోతే పదవిని మరొకరికి అప్పగించాలని సూచన
- ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ విమర్శలు
- ప్రజా తీర్పును అపహాస్యం చేయొద్దని మహేశ్‌కుమార్‌గౌడ్ హితవు
- ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్
- ఇందిరాపార్క్ వద్ద పీసీసీ ఆధ్వర్యంలో మహాధర్నా
- తెలంగాణ కోసం నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యమని వ్యాఖ్య
- ప్రత్యేక రాష్ట్ర ప్రయోజనాలు కేసీఆర్ కుటుంబానికే దక్కాయని ఆరోపణ
- కేటీఆర్‌కు చదువుతో పాటు సంస్కారం అవసరమని వ్యాఖ్య
- ప్రతి నియోజకవర్గానికి 2,500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
- సంక్షేమంతో పాటు విద్య, వైద్య రంగాల బలోపేతానికి చర్యలు



## పెళ్లి పేరుతో మోసం..

- ఫోక్ డ్యాన్సర్ మాధురి రాథోడ్ ఆత్మహత్యాయత్నం
- ఉరివేసుకునేందుకు ప్రయత్నించిన మాధురి
- గది తలుపులు పగులగొట్టి కుటుంబసభ్యుల రక్షణ
- ఆస్పత్రిలో మాధురికి కొనసాగుతున్న చికిత్స
- పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేశాడని ఆరోపణ
- ఫోక్ డ్యాన్సర్ ఈశ్వర్‌సాయిపై మాధురి ఆరోపణలు
- మోసంపై ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు వెల్లడి
- ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని ఆవేదన
- మనస్తాపంతో ఆత్మహత్యకు యత్నం
- ఆలస్యంగా వెలుగులోకి ఘటన
- ఈశ్వర్‌సాయిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్





హైదరాబాద్, (ప్రజాస్వరం):

ఫోక్ డ్యాన్సర్ మాధురి రాథోడ్ ఆత్మహత్యకు యత్నించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఫ్యాన్‌కు ఉరివేసుకునేందుకు ఆమె ప్రయత్నించగా.. కుటుంబసభ్యులు గమనించి గది తలుపులు పగులగొట్టి ఆమెను కాపాడినట్లు సమాచారం. అనంతరం మాధురిని ఆస్పత్రికి తరలించగా.. ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది. పెళ్లి చేసుకుంటానని చెప్పి ఫోక్ డ్యాన్సర్ ఈశ్వర్‌సాయి తనను మోసం చేశాడని మాధురి రాథోడ్ ఆరోపిస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే ఫిర్యాదు చేసినప్పటికీ అతడిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె మిగతా 2లో..

# అసెంబ్లీకి అందరూ రావాలి

మొదటిపేజీ తరువాయి

పాత్ర కీలకమని, సమావేశాలకు గైర్హాజరు కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు.

**స్పీకర్ వైఖరిపై చర్చ**

అసెంబ్లీ స్పీకర్ వైఖరిపై బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో చర్చించాలని కేసీఆర్ సూచించారు. శాసనసభ సమావేశాలను 15 నుంచి 20 రోజులపాటు నిర్వహించేలా బీఏసీ సమావేశంలో పట్టుబట్టాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించేందుకు తగినన్ని రోజులు సభ నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

**త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటన**

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేసీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని అన్నారు. ప్రస్తుతం ప్రజలకు ఎవరు ఏంటో అర్థమైందని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేపడతానని బీఆర్ఎస్ అధినేత తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ వందశాతం అధికారంలోకి వస్తుందని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్ట ప్రభుత్వంగా మారిందని విమర్శించారు. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు.

**నదీ జలాల వాటాలపై కీలక వ్యాఖ్యలు**

నదీ జలాల వాటాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైతే యుద్ధం చేయాల్సి వచ్చినా వెనుకాడబోమని కేసీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రానికి దక్కాల్సిన నీటి వాటాల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని పార్టీ నేతలకు ఆయన సూచించినట్లు సమాచారం.

## కాంగ్రెస్ మాట విని తప్పుడు కేసులు పెడితే

# వదిలే ప్రసక్తే లేదు..

- **బీఆర్ఎస్ పాలనలో పోలీసులు పారదర్శకంగా విధులు నిర్వహించారన్న పువ్వాడ**
- **కాంగ్రెస్ నేతలకు అనుకూలంగా పనిచేస్తున్న అధికారుల జాబితా తమ వద్ద ఉందని వెల్లడి**
- **బీఆర్ఎస్ శ్రేణులను వేధిస్తే మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిక**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

అధికార కాంగ్రెస్ నేతల ఒత్తిళ్లకు లొంగిపోయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకోబోమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పువ్వాడ అజయ్ కుమార్ పోలీసు యంత్రాంగాన్ని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడులో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ హయాంలో 'ఫ్రెండ్లీ పోలీసింగ్'తో పారదర్శకంగా విధులు నిర్వహించిన వ్యవస్థను, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తమ స్వార్థ రాజకీయాల కోసం హింసను ప్రోత్సహించేలా వాడుకుంటోందని తీవ్రంగా ధ్వజమెత్తారు. తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేసిన పువ్వాడ... అధికార పార్టీ నేతల సైగలకు అనుగుణంగా తప్పుడు పనులు చేస్తున్న పోలీసు అధికారుల జాబితా తమ దగ్గర సిద్ధంగా ఉందన్నారు. చట్టాన్ని పక్కనపెట్టి బీఆర్ఎస్ శ్రేణులను వేధిస్తున్న ప్రతీ ఒక్కరికీ భవిష్యత్తులో వడ్డీతో సహా చెల్లిస్తామని ఘాటుగా హెచ్చరించారు. పోలీసులు ఇకనైనా ఏకపక్ష వైఖరిని విడనాడి, నిష్పాక్షికంగా చట్టపరిధిలో పనిచేయాలని సూచించారు.

## కేసీఆర్ ప్రతిపక్ష నేత హోదాకు న్యాయం చేయాలి

- **అసెంబ్లీకి రాకపోతే పదవిని మరొకరికి అప్పగించాలని సూచన**
- **ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ విమర్శలు**
- **ప్రజా తీర్పును అపహాస్యం చేయొద్దని మహేశ్‌కుమార్‌గౌడ్ హితవు**
- **ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్**
- **ఇందిరాపార్క్ వద్ద పీసీసీ ఆధ్వర్యంలో మహాధర్నా**
- **తెలంగాణ కోసం నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యమని వ్యాఖ్య**
- **ప్రత్యేక రాష్ట్ర ప్రయోజనాలు కేసీఆర్ కుటుంబానికే దక్కాయని ఆరోపణ**
- **కేటీఆర్‌కు చదువుతో పాటు సంస్కారం అవసరమని వ్యాఖ్య**
- **ప్రతి నియోజకవర్గానికి 2,500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు**
- **సంక్షేమంతో పాటు విద్య, వైద్య రంగాల బలోపేతానికి చర్యలు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష నేత హోదాకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ న్యాయం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని సూచించారు. అసెంబ్లీకి రాకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితం కావడం సరికాదని విమర్శించారు. ఇందిరాపార్క్ వద్ద పీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో ఆయన మాట్లాడారు. ప్రజలే ప్రస్తుతం ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ మాత్రం ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేయొద్దని హితవు పలికారు. అసెంబ్లీకి హాజరు కావడం సాధ్యం కాకపోతే ప్రతిపక్ష నేత పదవిని మరొకరికి అప్పగించాలని సూచించారు. ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

**కేసీఆర్ కుటుంబానికే ప్రయోజనాలు**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలు నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాటం చేశారని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత వాటి ప్రయోజనాలు కేవలం కేసీఆర్ కుటుంబానికే దక్కాయని ఆరోపించారు. ఉన్నత చదువులు చదివితే సరిపోదని.. సంస్కారం కూడా ఉండాలని కేటీఆర్ గ్రహించాలని వ్యాఖ్యానించారు.

ఉద్యమకారుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తోందని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి కృషితో హైదరాబాద్ రూపురేఖలు మారుతున్నాయని అన్నారు. నగరానికి అనుబంధంగా ఫ్యూచర్‌సిటీ మరో గొప్ప నగరంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.

**ప్రతి నియోజకవర్గానికి 2,500 ఇందిరమ్మ ఇళ్లు**

పేదలు సొంతిల్లు నిర్మించుకోవాలనే కల పదేళ్లపాటు నెరవేరలేదని మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. ప్రస్తుతం ప్రతి నియోజకవర్గానికి 2,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికీ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

రాష్ట్రానికి ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు. ప్రభుత్వ విద్య, వైద్య రంగాలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



# అసెంబ్లీకి వస్తే కేసీఆర్‌కు సమాధానం చెప్తాం

మొదటిపేజీ తరువాయి

కార్యకర్తలకు మాత్రమే ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారా అని ప్రశ్నించారు. పేదల ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై శ్రీధర్‌బాబు విమర్శలు చేశారు. పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వకుండా పదేళ్లపాటు దౌర్భాగ్య పాలన సాగిందని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలకు రేషన్ కార్డులు రాలేదా.. వారు సన్నబియ్యం తీసుకోవడం లేదా అని ప్రశ్నించారు.

రైతుల ఖాతాల్లోకి రెండున్నరేళ్లలోనే రూ.1.60 లక్షల కోట్లు జమ చేశామని శ్రీధర్‌బాబు తెలిపారు. వచ్చే ఎన్నికలకు వెళ్లేలోపు ఆరు గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేస్తామని చెప్పారు. రూ.8 లక్షల కోట్ల అప్పుతో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ తమకు అప్పగించారని ఆరోపించారు. ఆ అప్పులకు అసలు, వడ్డీ చెల్లిస్తూనే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్కసారి కూడా గ్రేడ్ 1 నియామకాలు జరగలేదని శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకత్వం తన వైఖరిని మార్చుకోవాలని సూచించారు. లేదంటే మరో పదేళ్లు కూడా ఆ పార్టీ నేతలు రోడ్లపైనే ఉండాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు.





# బహుజన తెలంగాణ సాధనే మా లక్ష్యం

- **తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కవిత**
- **కొడంగల్ కేంద్రంగా కాంగ్రెస్‌పై పాంచజన్య శంఖారావం**
- **ఈనెల 23న కోస్గిలో పాంచజన్య సంకల్ప సభ**
- **సభ పోస్టర్‌ను ఆవిష్కరించిన తెలంగాణ రక్షణ సేన అధినేత కవిత**
- **రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని విమర్శ**
- **ఆరు గ్యారంటీల్లో సగం కూడా ఎందుకు అమలు కాలేదని ప్రశ్న**
- **అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం అందిస్తామని హామీ**
- **బహుజన తెలంగాణ సాధనే తమ ప్రధాన లక్ష్యమని వెల్లడి**
- **బీజేపీ కొడంగల్ ఇన్‌చార్జి ప్రభాకర్ కులకర్ణి పార్టీలో చేరిక**
- **కులకర్ణితో పాటు అనుచరులకు కండువాలు కప్పిన కవిత**
- **బహుజన తెలంగాణ కోసం పనిచేస్తానన్న ప్రభాకర్ కులకర్ణి**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

తెలంగాణ రక్షణ సేన అధినేత కవిత కొడంగల్‌పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. కొడంగల్ కేంద్రంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై పాంచజన్య శంఖారావం చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈనెల 23న కోస్గిలో పాంచజన్య సంకల్ప సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో ఆదివారం ఈ సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని కవిత విమర్శించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో సగం కూడా ఎందుకు అమలు కాలేదని ఆమె ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తామని కవిత హామీ ఇచ్చారు. బహుజన తెలంగాణ సాధనే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బహుజనులకు న్యాయం జరిగేలా తమ పార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా.. తెలంగాణ రక్షణ సేనలో బీజేపీ కొడంగల్ ఇన్‌చార్జి ప్రభాకర్ కులకర్ణి చేరారు. కులకర్ణితో పాటు ఆయన అనుచరులకు కవిత కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రక్షణ సేన అధినేత కవిత నాయకత్వంలో బహుజన తెలంగాణ కోసం పనిచేస్తానని ఈ సందర్భంగా ప్రభాకర్ కులకర్ణి తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా 369 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు.. టెండర్లు

మొదటిపేజీ తరువాయి

ఈ అవకాశాలను అందిపుచ్చుకునేలా ఈవీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని టీజీ రెడ్కో వీసీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ తెలిపారు.

**హైదరాబాద్‌లో 200 ఛార్జింగ్ స్టేషన్లు**

హైదరాబాద్ పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి ప్రాంతాల్లో రెడ్కో ఏర్పాటు చేసిన 200 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఆరు క్లస్టర్లుగా అభివృద్ధి చేయనున్నట్లు ముషారఫ్ అలీ ఫారూఖీ తెలిపారు. ఎంపికైన ప్రైవేట్ సీపీఓలు ఈ స్టేషన్ల ఆపరేషన్, మెయింటెనెన్స్, అప్‌గ్రేడేషన్, వాణిజ్య నిర్వహణ బాధ్యతలను చేపడతారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కాంట్రాక్ట్ కాలం 10 సంవత్సరాలు ఉంటుందని ఆయన తెలిపారు. దీంతో ఛార్జింగ్ స్టేషన్ల నిర్వహణతో పాటు అవసరమైన అప్‌గ్రేడేషన్ కూడా దీర్ఘకాలికంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుంది.

**ఐదు ఉమ్మడి జిల్లాల్లో 169 స్టేషన్లు**

టీజీఎస్పీడీసీఎల్ పరిధిలోని వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లోని 16 ప్రాంతాల్లో 169 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని టీజీ రెడ్కో భావిస్తోంది. రాష్ట్ర రాజధానికే పరిమితం కాకుండా ఇతర ప్రాంతాల్లోనూ ఛార్జింగ్ సదుపాయాలను విస్తరించేందుకు ఈ ప్రాజెక్టును చేపడుతోంది.

రాష్ట్రంలో ఈవీ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఛార్జింగ్ మౌలిక వసతుల అందుబాటు కీలకంగా మారుతోంది. ఈ నేపథ్యంలో నగర ప్రాంతాలతో పాటు ఇతర ప్రధాన ప్రాంతాల్లోనూ ఛార్జింగ్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని రెడ్కో చర్యలు చేపట్టింది.

**యూనిట్‌కు రూ.13 ఛార్జింగ్ టారిఫ్**

రెండు ప్రాజెక్టుల్లోనూ వినియోగదారులకు ఈవీ ఛార్జింగ్ టారిఫ్‌ను యూనిట్‌కు రూ.13గా (జీఎస్టీ అదనం) నిర్ణయించినట్లు ముషారఫ్ అలీ ఫారూఖీ తెలిపారు. కాంట్రాక్ట్ కాలం మొత్తం ఇదే టారిఫ్ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు.

169 ఛార్జింగ్ స్టేషన్ల ప్రాజెక్టుకు సెప్టెంబర్ 7న ఉదయం 11.30 గంటలకు, 200 ఛార్జింగ్ స్టేషన్ల ప్రాజెక్టుకు అదే రోజు ఉదయం 11 గంటలకు ప్రీబిడ్ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**సెప్టెంబర్ 22తో బిడ్ల గడువు**

రెండు ప్రాజెక్టులకు సంబంధించిన బిడ్ల సమర్పణ ప్రక్రియ సెప్టెంబర్ 8 నుంచి ప్రారంభమై సెప్టెంబర్ 22న ముగుస్తుంది. ఆసక్తి ఉన్న ప్రైవేట్ ఛార్జ్ పాయింట్ ఆపరేటర్లు తెలంగాణ ఈప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ ద్వారా తమ బిడ్లను సమర్పించాలని టీజీ రెడ్కో సూచించింది.



# కొత్త ప్రపంచ పటానికి మద్దతు

మొదటిపేజీ తరువాయి

స్పష్టంగా వివరించిందని చెప్పారు. అయితే ఈ మద్దతు అంతర్జాతీయ సరిహద్దులు, వివాదాస్పద భూభాగాలు, ప్రదేశాల పేర్ల విషయంలో రాజకీయ ఉద్దేశాలతో మార్పులు చేసిన పటాలకు వర్తించదని పేర్కొన్నారు.

**అధికారిక పటం ప్రకారమే చూపించాలి**

జమ్మూ కశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలతో సహా భారత సార్వభౌమ భూభాగాలను దేశ అధికారిక పటం ప్రకారమే కొత్త ప్రపంచ పటంలో చూపించాలని జయస్వాల్ స్పష్టం చేశారు. అందుకు విరుద్ధంగా తప్పుదారి పట్టించే విధంగా భూభాగాలను చిత్రీకరించడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. భారత్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత విషయంలో తన వైఖరి ఎప్పుడూ స్పష్టంగానే ఉంటుందని జయస్వాల్ పేర్కొన్నారు. ఈ అంశాల్లో ఎలాంటి రాజీకి అవకాశం లేదని తేల్చిచెప్పారు.

**కొత్త ప్రపంచ పటం**

దేశాలు, ఖండాల వైశాల్యాన్ని వాస్తవానికి దగ్గరగా చూపించే 'ఈక్వల్ ఏరియా మ్యాప్'తో ప్రపంచ పటంలో కొన్ని దృశ్య మార్పులు కనిపించనున్నాయి. ప్రస్తుతం విస్తృతంగా ఉపయోగిస్తున్న మర్కేటర్ ప్రపంచ పటంలో భూమధ్యరేఖకు దూరంగా ఉన్న ప్రాంతాలు వాస్తవ వైశాల్యానికి మించి పెద్దగా కనిపిస్తాయి. కొత్త పద్ధతిలో ఆయా ప్రాంతాల వైశాల్యాలను మరింత కచ్చితంగా ప్రతిబింబించేలా పటాన్ని రూపొందిస్తారు.

ఈ కొత్త పటంలో భారత్, ఆఫ్రికా ఖండాలు ప్రస్తుతం కనిపించే దానికంటే పెద్దగా కనిపించే అవకాశం ఉంది. అదే సమయంలో అమెరికా కొంత చిన్నదిగా కనిపిస్తుంది. అయితే ఇవి పటంలో కనిపించే మార్పులు మాత్రమేనని, ఆయా దేశాల వాస్తవ భౌగోళిక సరిహద్దుల్లో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు.

నౌకాయానం కోసం 16వ శతాబ్దంలో రూపొందించిన మర్కేటర్ పటం ఇప్పటి అవసరాలకు అనుగుణంగా లేదని ఐరాస అభిప్రాయపడింది. ప్రపంచంలోని దేశాలు, ఖండాల వైశాల్యాలను మరింత కచ్చితంగా ప్రతిబింబించే పటాన్ని ప్రామాణికంగా ఉపయోగించేందుకు కొత్త తీర్మానం తీసుకొచ్చింది. అయితే ఈ పటానికి భారత్ తెలిపిన మద్దతు కేవలం వైశాల్యాల కచ్చితమైన చిత్రణకు మాత్రమేనని, దేశ సరిహద్దులు, సార్వభౌమత్వానికి సంబంధించిన అంశాల్లో మాత్రం తమ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని జయస్వాల్ స్పష్టం చేశారు.

# పెళ్లి పేరుతో మోసం..

మొదటిపేజీ తరువాయి

ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన మాధురి రాథోడ్ ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, ఆమె చేసిన ఫిర్యాదుపై పోలీసులు తీసుకున్న చర్యలపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.





# ఢిల్లీలో కుప్పకూలిన నాలుగంతస్తుల భవనం

- **సౌత్ క్యాంపస్ సమీపంలో ఘటన.. రంగంలోకి రెస్క్యూ టీమ్**
- **సత్య నికేతన్ నైరుతి ప్రాంతంలో భవనం కూలిన ఘటన**
- **శిథిలాల కింద చిక్కుకున్న ఇద్దరి వ్యక్తుల రక్షణ**
- **పీజీగా సేవలందిస్తున్న భవనం కూలిపోయినట్లు అధికారుల వెల్లడి**
- **భవనంలో సుమారు 50 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం**
- **సెలవు రోజు కావడంతో పీజీలోనే విద్యార్థులు ఉన్నట్లు వెల్లడి**
- **12 ఫైరింజిన్లతో సహాయక చర్యలు చేపట్టిన అధికారులు**

**ఢిల్లీ (ప్రజాస్వరం):**

దేశ రాజధాని ఢిల్లీలో నాలుగు అంతస్తుల భవనం కుప్పకూలింది. సత్య నికేతన్ నైరుతి ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది. భవనం కూలిపోవడంతో శిథిలాల కింద ఇద్దరు వ్యక్తులు చిక్కుకున్నారు. సహాయక బృందాలు వెంటనే రంగంలోకి దిగి వారిని రక్షించాయి. అయితే మరికొందరు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చన్న అనుమానంతో గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

ఢిల్లీ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌కు సమీపంలో ఉన్న ఈ భవనం పీజీగా (పేయింగ్ గెస్ట్) సేవలందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం భవనం కూలిపోయిన సమయంలో అందులో సుమారు 50 మంది విద్యార్థులు ఉండే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. సెలవు రోజు కావడంతో ఎక్కువ మంది విద్యార్థులు పీజీలోనే ఉన్నట్లు వారు వివరించారు.

భవనం ఒక్కసారిగా కుప్పకూలడంతో భారీగా శిథిలాలు పేరుకుపోయాయి. ఘటనాస్థలంలో ఉన్న ఓ విద్యార్థి.. శిథిలాల్లో చిక్కుకున్న వారి నుంచి సాయం కోసం కేకలు వినిపిస్తున్నట్లు తెలిపినట్లు సమాచారం. దీంతో శిథిలాల కింద మరికొందరు ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సమాచారం అందుకున్న వెంటనే అధికారులు సహాయక చర్యలను ప్రారంభించారు. కనీసం 12 ఫైరింజిన్లను ఘటనాస్థలానికి తరలించారు. శిథిలాలను తొలగించేందుకు ఓ ఎక్స్‌కవేటర్‌ను కూడా ఉపయోగిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బందికి సహకరించేందుకు విపత్తు ప్రతిస్పందనా బృందాలను సైతం రంగంలోకి దించారు.

ప్రస్తుతం శిథిలాలను తొలగిస్తూ లోపల ఎవరైనా చిక్కుకున్నారా అనే విషయాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. సహాయక చర్యలు పూర్తయ్యే వరకు భవనం కూలిపోవడానికి గల కారణాలు, బాధితుల సంఖ్యపై పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.





# దొంగతనాల నివారణకు తూప్రాన్ పోలీసుల విస్తృత వాహన తనిఖీలు

**తూప్రాన్ సెప్టెంబర్ 6 (ప్రజా స్వరం)ప్రతినిధి**

తూప్రాన్ పట్టణంలో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంతో పాటు శాంతిభద్రతలను పరిరక్షించేందుకు తూప్రాన్ పోలీసులు రాత్రివేళల్లో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు.

తూప్రాన్ సీఐ శ్రీ వెంకటరాజా గౌడ్ గారి ఆధ్వర్యంలో, నిన్న అర్ధరాత్రి SI గంగరాజు, SI జ్యోతి మరియు పోలీసు సిబ్బందితో తూప్రాన్ పట్టణంలోని వివిధ ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు.

ఈ సందర్భంగా నర్సాపూర్ రోడ్, తూప్రాన్ టౌన్ ప్రధాన కూడళ్లు, కాలనీలు, శివారు ప్రాంతాలు మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో చేపట్టిన చర్యలు అనుమానాస్పదంగా ఉన్న 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని తదుపరి విచారణ చేపట్టారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 4 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు.గతంలో జరిగిన దొంగతనాలు మరియు ఇతర నేరాల నేపథ్యంలో ఫింగర్‌ప్రింట్ నిపుణుల సహాయంతో 10 మంది అనుమానిత వ్యక్తుల వివరాలను పరిశీలించి, వారి ఫింగర్‌ప్రింట్లను తనిఖీ చేశారు రాత్రివేళల్లో పట్టణంలోకి వచ్చే, పట్టణం నుంచి వెళ్లే వాహనాలను తనిఖీ చేసి వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర వివరాలను పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా సీఐ శ్రీ వెంకటరాజా గౌడ్ మాట్లాడుతూ, దొంగతనాల నివారణ, నేరాల నియంత్రణ మరియు ప్రజలకు భద్రత కల్పించడమే లక్ష్యంగా రాత్రివేళల్లో ప్రత్యేక వాహన తనిఖీలు, పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేస్తున్నామని తెలిపారు.

నేరాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందని, అనుమానాస్పద వ్యక్తుల వివరాలను సాంకేతిక పరిజ్ఞానం మరియు ఫింగర్‌ప్రింట్ డేటా సహాయంతో పరిశీలిస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లు, దుకాణాలు, గోదాములు మరియు షెడ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం....

**మెదక్ సెప్టెంబర్ 06 (ప్రజా స్వరం)**

చిన్న శంకరంపేట మండలం జంగారాయి గ్రామానికి చెందిన పోచయ్య ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు డాక్టర్ మోహన్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ మహేష్, వార్డు సభ్యుడు కిష్టయ్య, మాజీ సర్పంచ్ నెల్లూరు, సొసైటీ డైరెక్టర్ ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : ఎమ్మెల్యే

**తూప్రాన్ , ప్రజాస్వరం :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 1000 రోజులైనా హామీలు నెరవేర్చని కాంగ్రెస్ సర్కార్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని....కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్క గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజలకు బాకీ కార్డులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడానికే బాకీ కార్డులు అని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చెల్లించాల్సిన బాకీలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడమే కార్యక్రమం ఉద్దేశమని ఆమె తెలిపారు.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు, గ్యారెంటీలను గుర్తు చేస్తూ బాకీ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ఇంటింటికీ వెళ్లి కార్డులను పంపిణీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు.

మహిళలకు నెలకు రూ.2,500 నగదు సాయం, పింఛన్లు, రైతులకు సంబంధించిన హామీలు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద తులం బంగారం, నిరుద్యోగులకు ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, విద్యార్థులకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణ గౌడ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పీ కో ఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, సర్పంచ్ నారాయణరావు, ఉప సర్పంచ్ పాపయ్య చారి, వివిధ గ్రామాల సర్పంచులు కొమురయ్య, తేజస్విని రాజేందర్ నాయక్, బేగరి నర్సయ్య, బీఆర్ఎస్ నాయకులు కాంతారావు, నరసింహారెడ్డి, బిక్షపతి రెడ్డి, కుంట లక్ష్మణ్, రేణు కుమార్, లక్ష్మినర్సయ్య, బోళ్ల ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని బిఆర్ఎస్ నాయకుల ఆటో ర్యాలీ

- **ఆటో డీవల సమస్యలు పరిష్కరించడంలో విఫలం అయిన కాంగ్రెస్ ప్రభుత్వం**
- **బి ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్**

**ప్రజాస్వరం,మేడ్చల్:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడి 1000 రోజుల అయిన వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో నిరసనగా సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేడ్చల్, కిష్టాపూర్ పూడూర్ డివిజన్లలోని రహదారులపై ఆటో డ్రైవర్లతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆటో ర్యాలీ నిర్వహించారు. బి ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్ ఆధ్వర్యంలో సుమారు 80 ఆటో లతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 1000 రోజులు గడిచినా ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, ప్రతి ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ.12 వేల జీవనభృతి అందజేస్తామని, సామాజిక భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఆకిటి నవీన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు తుడుం గణేష్, నాయకులు సందీప్ గౌడ్, నాగరాజు, సుశాంత్ రెడ్డి, వెంకటేష్, రాజకుమార్, రఘుపతి రెడ్డి, శైలేందర్, మహేష్, టి పి ఎస్ కే యు వి శివసేన ఆటో యూనియన్ సత్యనారాయణ గౌడ్, రాజు, శ్రీధర్, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, మహేష్, సాయి, శంకర్, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వరం-గుండ్లపోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గరిసెల సురేందర్ ముదిరాజ్

**ప్రజాస్వరం,మేడ్చల్:**

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో దోహదపడుతుందని గుండ్లపోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గరిసెల సురేందర్ ముదిరాజ్ అన్నారు. డివిజన్ పరిధిలోని జ్ఞానాపురంలో లబ్ధిదారు నీలూరి స్పందన రాణి భర్త బాలస్వామికి మంజూరైన ఇందిరమ్మ ఇంటిని ఆదివారం ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి పక్కా ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బేరిఈశ్వర్,కోరని భగవాన్ దాస్ ,శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ అధ్యక్షులు గడిల కృష్ణారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాలకుర్తి మురళి గౌడ్,ఫిలిప్స్,మారేపల్లి సుధాకర్,డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్,వినోద్ గౌడ్ ,చింతల భాస్కర్ ముదిరాజ్ ,హరిబాబు, రవీందర్ గౌడ్. మాదాను ఆరోగ్యం, మాజీ వార్డు సభ్యులు జెసింతఅమ్మ, బాలస్వామి, శ్రీకాంత్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సత్యనగర్ సిటిజన్ వెల్ఫేర్ అధ్యక్షుడిగా ఎస్.హరి

**ప్రజాస్వరం,మేడ్చల్,**

సత్యానగర్ కాలనీ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కాలనీలోని అసోసియేషన్ కార్యాలయంలో 4వ సారి అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. అందులో భాగంగా ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా నాల్గవ సారి ఎస్ హరిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు హరి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో నాల్గవసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు కాలనీ వాసులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు అన్నారు. కాలనీలోని సమస్యల పరిష్కారానికి కాల నీ అభివృద్ధికి తాను చేసిన కృషి కారణంగానే మరలఅధ్యక్షుడిగా ఎన్నుకోవడం ఆనందంగా ఉందని హరి తెలిపారు.కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న కలసికట్టుగా సభ్యులందరితో చర్చించి సమస్యల పరిష్కా రానికి కృషి చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు.

మోషే దయాన్,కార్యదర్శి ఖాజా రఫీఉద్దీన్అహ్మద్, సంయుక్త కార్యదర్శి లింగారెడ్డి,కోశాధికారిసురేష్ కుమార్,సలహాదారులుసునీల్,కిష్టయ్య,వెంకటేశ్వర్లు,శ్రీ రామ్ కుమార్,సంస్థాగత కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి,శీతల్ కుమార్,ఉమేష్,విఠల్ రావు,మహిళా విభాగం కల్పన, వసంత కమిటీ సభ్యులుశ్రీనివాస్,కాశీనాథ్, ప్రదీప్,రాజు,బాబునాయుడు,రాజా రావుశివ శంకర్,,డేనియల్,వినయ్ రాజ్,హనుమ నాయిక్,ఆదర్శ్ పాతక్ని వ గణేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.






# మాలల రోస్టర్ పాయింట్ సవరించాలని ధర్నా

**మెదక్ సెప్టెంబర్ 06 (ప్రజా స్వరం)**

మాలల రోస్టర్ పాయింట్‌ను 10లోకి సవరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 7న ఉదయం 10 గంటలకు మెదక్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు మాలల జేఏసీ జిల్లా చైర్మన్లు జెల్లా సుధాకర్, కల్లూరు సంజీవ్ తెలిపారు. నూతన రోస్టర్‌లో మాలలను 22వ పాయింట్‌లో చేర్చడం వల్ల విద్యా, ఉద్యోగ నియామకాల్లో అన్యాయం జరుగుతోందన్నారు. ధర్నాకు మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.




# శ్రావణమాసం సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**మేడ్చల్,ప్రజాస్వరం**

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆదివారం పెద్ద ఎత్తున సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, పలువురు దంపతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన దంపతులు, భక్తులు, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులకు సంఘం అధ్యక్షులు శానాల విష్ణు చారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు సురేష్ చారి, వెంకటేష్ చారి, సత్యనారాయణ చారి, మల్లేశ్వరి, భాస్కర్ చారి, రవి శంకర్ చారి, శేఖర్ చారి, సంతోష్ చారి, వినోద్ చారి, గురు చరణ్ చారి తదితరులు పాల్గొన్నారు.







'ఇరుముడి'సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ప్రియా భవానీ శంకర్ వరుస అవకాశాలు దక్కించుకుంటూ ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. త్వరలోనే 'డెమోంటే కాలనీ3' చిత్రంతో ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పా ల్గొ న్న ప్రియా.. డైరెక్ట్ తమిళ సినిమాల్లో నటీమణులకు ఇచ్చే పాత్రల గురించి చేసిన వ్యాఖ్యలు నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. గడిచిన ఐదేళ్లలో వచ్చిన పెద్ద తమిళ సినిమాల్లో కేవలం రెండే రెండు గుర్తుండిపోయే మహిళా పాత్రలు ఉన్నాయని ఆమె చెప్పారు. తమిళ చిత్రాల్లో హీరోయిన్ల ప్రాధాన్యత తగ్గడం బాధాకరమని అన్నారు. అలా అని మంచి అవకాశాలు వస్తాయని ఇంట్లోనే ఖాళీగా కూర్చుని ఎదురుచూడలేమని, అందుకే ఉన్న అవకాశాలనే సరిపెట్టుకుంటూ ముందుకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. తనకు ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకపోవడం వల్ల అవకాశాలు రావడం మరింత కష్టంగా మారిందని ప్రియా వెల్లడించారు.

తన కోసం ఒక సినిమాను లైన్లో పెట్టే కాంటాక్ట్స్ గానీ, మనుషులు గానీ తనకు లేరని అన్నారు. కనీసం డైరెక్టర్ ప్రభు గారికి ఫోన్ చేసి తన దగ్గర ఉన్న లేడీ ఓరియంటెడ్ కథను వినమని చెప్పేంత అవకాశం కూడా తనకు లేదని వివరించారు. ప్రస్తుతం నయనతార లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేస్తోందంటే అది అంత తేలికైన విషయం కాదని చెప్పారు. దాదాపు 15 ఏళ్లకు పైగా హీరోయిన్‌గా ఉంటూ, ఎన్నో వివాదాలను తట్టుకుని నిలబడటానికి ఆమె ఎంతో ధైర్యం చూపించిందని ప్రశంసించారు. ఒకప్పుడు హీరోయిన్ ప్రాధాన్యత ఉన్న కథలు బాగా వచ్చేవని, కానీ ఇప్పుడు అలాంటి సినిమాలు చేయడం తగ్గించారని అన్నారు. పెద్ద సినిమాల్లో ప్రాధాన్యత లేని పాత్రలు ఉన్నప్పుడు దానికి హీరోయిన్లను బాధ్యులను చేయడం సరికాదని ప్రియా భవానీ శంకర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# అదితి ప్రేమకథ పూర్తి!

# ప్రాధాన్యత లేని పాత్రలు ఇచ్చి హీరోయిన్లను బ్లేమ్ చేయడం సరికాదు..

ఇరుముడి'సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ప్రియా భవానీ శంకర్ వరుస అవకాశాలు దక్కించుకుంటూ ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. త్వరలోనే 'డెమోంటే కాలనీ-3' చిత్రంతో ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రియా.. డైరెక్ట్ తమిళ సినిమాల్లో నటీమణులకు ఇచ్చే పాత్రల గురించి చేసిన వ్యాఖ్యలు నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. గడిచిన ఐదేళ్లలో వచ్చిన పెద్ద తమిళ సినిమాల్లో కేవలం రెండే రెండు గుర్తుండిపోయే మహిళా పాత్రలు ఉన్నాయని ఆమె చెప్పారు. తమిళ చిత్రాల్లో హీరోయిన్ల ప్రాధాన్యత తగ్గడం బాధాకరమని అన్నారు. అలా అని మంచి అవకాశాలు వస్తాయని ఇంట్లోనే ఖాళీగా కూర్చుని ఎదురుచూడలేమని, అందుకే ఉన్న అవకాశాలనే సరిపెట్టుకుంటూ ముందుకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. తనకు ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకపోవడం వల్ల అవకాశాలు రావడం మరింత కష్టంగా మారిందని ప్రియా వెల్లడించారు.

తన కోసం ఒక సినిమాను లైన్లో పెట్టే కాంటాక్ట్స్ గానీ, మనుషులు గానీ తనకు లేరని అన్నారు. కనీసం డైరెక్టర్ ప్రభు గారికి ఫోన్ చేసి తన దగ్గర ఉన్న లేడీ ఓరియంటెడ్ కథను వినమని చెప్పేంత అవకాశం కూడా తనకు లేదని వివరించారు. ప్రస్తుతం నయనతార లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేస్తోందంటే అది అంత తేలికైన విషయం కాదని చెప్పారు. దాదాపు 15 ఏళ్లకు పైగా హీరోయిన్‌గా ఉంటూ, ఎన్నో వివాదాలను తట్టుకుని నిలబడటానికి ఆమె ఎంతో ధైర్యం చూపించిందని ప్రశంసించారు. ఒకప్పుడు హీరోయిన్ ప్రాధాన్యత ఉన్న కథలు బాగా వచ్చేవని, కానీ ఇప్పుడు అలాంటి సినిమాలు చేయడం తగ్గించారని అన్నారు. పెద్ద సినిమాల్లో ప్రాధాన్యత లేని పాత్రలు ఉన్నప్పుడు దానికి హీరోయిన్లను బాధ్యులను చేయడం సరికాదని ప్రియా భవానీ శంకర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



### ఆ రెండు బ్లాక్‌బస్టర్ మూవీస్ వదులుకున్నందుకు

# ఇప్పటికీ బాధపడుతుంటా



విలక్షణమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ బ్యూటీ అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'లీసా'. ఓం సాయిరామ్ ఆర్ట్స్ , ఐరాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై వెంకట్ దుగ్గిరెడ్డి, రామకృష్ణ ఐల సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీతో జవహర్ పవార్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకు రాని విధంగా రెండు భిన్నమైన జోనర్లను సరికొత్త పద్ధతిలో మేళవించి రూపొందిస్తున్న ఈ సినిమాకు 'ఎస్సార్ కళ్యాణమండపం' దర్శకుడు శ్రీధర్ గాదె ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. అంతే కాకుండా.. ఈ సినిమాకు 'మెలోడీ బ్రహ్మ' మణిశర్మ సంగీతం అందించడం విశేషం. ఇదిలా ఉంటే.. ఇటీవలే 'లీసా' షూటింగ్ విజయవంతంగా పూర్తి కాగా.. సినిమా రిలీజ్‌పై అప్డేట్ ఇచ్చారు మేకర్స్. 'మా సినిమా చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చూసిన రషెస్ అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి, చిత్ర బృందం మొత్తం ఔట్‌పుట్ పట్ల ఎంతో నమ్మకంతో ఉంది. ఇది ప్రేక్షకులను తప్పకుండా అలరిస్తుంది. సినిమా మేకింగ్, అనన్య నాగళ్ల అద్భుతమైన నటన ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని నవంబర్ నెలలో సినిమాను ఘనంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని చెప్పుకొచ్చారు.




## మలయాళ స్టార్ హీరో సినిమాలో చాన్స్ కొట్టేసిన భాగ్య

యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే.. ఇటీవల వచ్చిన 'లెనిన్' చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ ఒక్క సినిమా విజయంతో అమ్మడి రేంజ్, క్రేజ్ పూర్తిగా మారిపోగా.. వరుస ఆఫర్లు అందుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే భాగ్యశ్రీ మలయాళంలో ఓ బంపర్ అందుకున్నట్లు వార్తలు రాగా.. తాజాగా దీనిపై క్లారిటీ వచ్చింది. మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్ హీరోగా, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై విష్ణు మోహన్ దర్శకత్వంలో ఓ బిగ్ ప్రాజెక్టు రాబోతున్నది. ఈ సినిమాకు 'ఆపరేషన్ గంగా - ఎ నేషన్స్ ప్రామిస్' అనే టైటిల్ ఖరారు చేస్తూ అఫీషియల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. గోకులం గోపాలన్ నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతోంది. ఇందులో బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, ఆర్. పార్తీపన్, ఆదిల్ హుస్సేన్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఇక ఈ చిత్రంతో భాగ్యశ్రీ బోర్సే మలయాళ ఎంట్రీ ఇవ్వడం విశేషం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు వైరల్ అవుతుండగా.. ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు.



"సినిమాల్లో మహిళలను కేవలం వస్తువులుగా చూపించడాన్ని నేను అంగీకరించను" అని అంటోంది కథానాయిక కయాదు లోహర్. కొత్తదనం నిండిన కథల్ని ఎంచుకుంటూ దక్షిణాదిలో మంచి క్రేజ్‌ను సంపాదించుకుంటోందీ తార. ఈ ఏడాది ఇప్పటికే 'ఇదయం మురళి', 'ఐమ్ గేమ్', 'ఇమ్మోర్టల్' లాంటి పలు చిత్రాలతో తెరపై మెరిసింది. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న కయాదు.. సినిమాల్లో హీరోయిన్లను చూపించే విధానంపై కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. "కేవలం సినీప్రియుల దృష్టిని ఆకర్షించడం కోసమే నటీమణులను అసభ్యకరంగా చూపించే చిత్రాలలో నేను భాగం కావాలనుకోవడం లేదు. మహిళలను ఓ అనవసర వస్తువులా చూపించడం నాకు అస్సలు నచ్చదు. కానీ కథకు, పాత్రకు అది అవసరమని నాకు నమ్మకం కలిగితే.. ఓ స్థాయి వరకు దాన్ని నేను అంగీకరిస్తా. అంతేకానీ దృష్టిని ఆకర్షించడం కోసం అలాంటి పనులు చేయడం నాకిష్టం లేదు. అది అప్పుడప్పుడు ఇన్‌స్టాలో ట్రెండ్ అవ్వొచ్చు. కానీ ఆ ఆలోచన నాకు ఏమాత్రం సౌకర్యవంతంగా అనిపించదు. అలాంటి సినిమాలను ఎన్నటికీ అంగీకరించను" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె ఖాతాలో 'ది ప్యారడైజ్', 'సూర్య 48' తదితర చిత్రాలున్నాయి.

# అలాంటి సినిమాల్ని ఎప్పటికీ అంగీకరించను!



# వయసు ముఖ్యం కాదు.. క్యారెక్టర్ డెప్తే కీలకం

నేషనల్ అవార్డ్ విన్నర్ మనోజ్ బాజ్‌పాయ్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ సినిమా 'లాస్ట్ మ్యాన్ ఇన్ టవర్'. దర్శకుడు బెన్ రేఖి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో బోమన్ ఇరానీ, దివ్య దత్తా కీలక పాత్రలో నటించారు. టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటికి చెందిన స్పిరిట్ మీడియా సంస్థ ఈ సినిమాను రిలీజ్ చేస్తోంది. షూటింగ్ పూర్తి చేసుకుని సెప్టెంబర్ 11న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈనేపథ్యంలో.. తాజాగా, ముంబైలోని అంధేరి వెస్ట్ ప్రాంతంలో నిర్వహించిన ప్రమోషన్స్‌లో మనోజ్ పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. నటన , పాత్రల ఎంపిక గురించి తన అభిప్రాయాలను మీడియాతో పంచుకున్నారు. సినిమాల్లో కొన్ని నిర్దిష్టమైన వయస్సు ఉన్న పాత్రల్లో నటించడం గురించి నటులు పెద్దగా ఆలోచించరని ఆయన స్పష్టం చేశారు. ఒక నటుడిగా తనకు పాత్రలోని లోతులు, విభిన్నమైన షేడ్స్, క్యారెక్టర్ డెప్తే చాలా ముఖ్యమని చెప్పారు.

మానవ నైజం లాగే ప్రతి పాత్రకు ఉల్లిపాయ పొరల మాదిరిగా ఎన్నో విభిన్న కోణాలు ఉంటాయని, వాటిని సరిగ్గా పట్టుకోవడం చాలా కష్టమైన విషయమని అన్నారు. స్క్రిప్ట్ చదివేటప్పుడే పాత్ర నేపథ్యం, దానికి ఉన్న ప్రాధాన్యతను బట్టి నటులు ఆలోచించడం ప్రారంభిస్తారని తెలిపారు. అయితే అసలైన నటన షూటింగ్ మొదలయ్యాకే ప్రారంభమవుతుందని మనోజ్ వెల్లడించారు. సెట్‌లో తోటి నటీనటుల ఎనర్జీ, వారు నటించే తీరు, లొకేషన్ అంబియెన్స్ ఆధారంగా సీన్ అక్కడకక్కడే కొత్త మలుపులు తిరుగుతుందని చెప్పారు. ముందుగా ప్లాన్ చేసుకున్న ప్రిపరేషన్ కంటే, షూటింగ్ సమయంలో అనుకోకుండా వచ్చే కొత్త ఐడియాల వైపే నటులు ఎక్కువగా ఆకర్షితులవుతారని అన్నారు. చీకటి గుహలోకి వెళ్తున్నట్లు మొదట్లో కాస్త భయంగా అనిపించినా, ఒకసారి కెమెరా ముందుకు వెళ్లాక ఆ ప్రయాణాన్ని ఎంతో ఆస్వాదిస్తామని వివరించారు.

## నందమూరి మోక్షజ్ఞ మూవీ ఖరారు..

# దర్శకుడు ఎవరంటే..

ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న నందమూరి అభిమానుల కల నెరవేరింది. బాలకృష్ణ (Balakrishna) తనయుడు నందమూరి మోక్షజ్ఞ తొలి మూవీకి రంగం సిద్ధమైంది. ఈ మేరకు కొత్త సినిమా ప్రకటన వచ్చేసింది. మల్లిడి వశిష్ట దర్శకత్వంలో మోక్షజ్ఞ వెండితెరకు పరిచయం కాబోతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మించనుంది. ఆదివారం మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని చిత్ర బృందం ప్రకటించింది. 'కూన గుహను వీడింది. సింహంలా అడవిలోకి అడుగు పెట్టింది. హ్యాపీ బర్త్‌డే మోక్షజ్ఞ' అని మైత్రీ మూవీ మేకర్స్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502036. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502036,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2007/18184, CELL : 8008609999